### పవర్‌లూం కార్మికుల సమస్యలపై
# సీఎం రేవంత్ స్పందించాలి

- యూనియన్ రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు మూషం రమేశ్, కోడం రమణ

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు మూషం రమేశ్, కోడం రమణ

కలెక్టరేట్, సెప్టెంబర్ 6 : సిరిసిల్లలోని పవర్‌లూం కార్మికుల ఉపాధి, 2023 బతుకమ్మ చీరల పది శాతం యారన్ సబ్సిడీ, వర్కర్ టూ ఓనర్ పథకంపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి స్పందించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల బీవైనగర్‌లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. సమావేశం అనంతరం పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో తొమ్మిది నెలలుగా నెలకొన్న సంక్షోభం వల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడి పనిచేస్తున్న పవర్‌లూమ్, అనుబంధ రంగాల కార్మికులందరూ సరైన ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ మధ్య కాలంలో 12 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోయారని తెలిపారు. సంక్షోభాన్ని నివారించి సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని ఎన్ని ఆందోళనలు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సీఎం రేవంత్ వెంటనే వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందిస్తామని తెలిపారు. కార్మికులందరూ సోమవారం నుంచి బీవైనగర్‌లోని సీఐటీ యూ కార్యాలయానికి వచ్చి వినతి పత్రంపై సంతకాలు చేయాలని కోరారు. సమావేశంలో బెజుగం సురేశ్, స్వర్గం శేఖర్, వేముల శ్రీధర్, మిట్టపెల్లి రమేశ్, గణేశ్, శ్రీనివాస్, సదానందం, రమేశ్, స్వామి, రాజేశం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారార్‌లో 23.19 టీఎంసీలు

నీటితో కళకళలాడుతున్న ఎస్సారార్ జలాశయం

బోయినపల్లి, ఆగస్టు 6: బోయినపల్లి మండలం మాన్వాడ శ్రీరాజరాజేశ్వర జలాశయంలో ఎగువ నుంచి ఇన్‌ఫ్లో వస్తుండడంతో శుక్రవారం నాటిని 23.19 టీఎంసీలకు చేరుకున్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 4వేల క్యూసెక్కులు రాగా, వరదలు, మూలవాగు నుంచి 1,462 క్యూసెక్కులతో మొత్తం 5,462 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు, 6,550 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉన్నట్లు వారు తెలిపారు. 27.54 టీఎంసీల నీటి సామర్థానికి గాను 23.19 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు, ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# నేడు కొలువుదీరనున్న గణనాథుడు

- విగ్రహాల ప్రతిష్ఠకు విస్తృత ఏర్పాట్లు
- పూజ సామాగ్రి కొనుగోళ్ల తో మార్కెట్లలో సందడి

వేములవాడ టౌన్ : చెక్కపెల్లి బస్టాండ్ కూడలిలో సిద్ధమైన మండపం

తెలంగాణ చౌక్ : మట్టి వినాయక ప్రతిమను కొనుగోలు చేస్తున్న భక్తుడు

వేములవాడ టౌన్/తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 6 : గణపతి నవరాత్రి మహోత్సవాలకు జిల్లా ముస్తాబైంది. శనివారం అలంకరించిన మండపాల్లో గణనాథుడు కొలువుదీరనున్నాడు. పూజా సామగ్రి కొనుగోలుకు భక్తులు మార్కెట్లకు తరలివచ్చారు. దీంతో ప్రధాన రహదారులన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడలో మెయిన్‌రోడ్డును ఆనుకొని పలుచోట్ల వ్యాపారులు నవరాత్రి పూజా సామాగ్రి దుకాణాలు ఏర్పాటు చేశారు. వినాయక చవితి సామగ్రి, పూలు, పండ్ల ధరలను పెంచేశారని భక్తులు వాపోయారు. కాగా పలు సేవా సంఘాలు, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

### రాజన్న ఆలయంలో ఘనంగా..

వేములవాడ రాజన్న ఆలయంలో శనివారం నుంచి గణపతి నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఇచ్‌చార్జి స్థానాచార్యులు నమిలకొండ ఉమేశ్ వెల్లడించారు. ఇందుకు నాగిరెడ్డి మండంపంలో గణనాథున్ని ప్రతిష్టించడానికి ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశారు. నేటి నుంచి 15 వ తేదీ వరకు ప్రతిరోజూ గణనాథుడికి ప్రత్యేక పూజలు ఉంటాయని వారు వెల్లడించారు.

### మట్టి వినాయకులనే ప్రతిష్ఠించండి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 6: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, స్థానికులకు పంపిణీ చేశారు. అలాగే మానేరు స్వచ్ఛంద సంస్థ, టెక్స్ మో మోటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొని విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

### మట్టి వినాయకుల పంపిణీ

వేములవాడ/వేములవాడ టౌన్, సెప్టెంబర్ 6: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన మట్టి వినాయకులను పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన వినాయకులను ప్రజలకు అందజేశామన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా ఉండాలంటే మట్టితో చేసిన వినాయకులను పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో తయారు చేసిన గణపతి విగ్రహాను పూజించి నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణానికి పెను ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థుల చేత మట్టి గణపతినే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదామని ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ కమిషనర్ సంపత్‌రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు నరాల శేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

సిరిసిల్ల రూరల్,సెప్టెంబర్ 6: వినాయక చవితి పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్టించి, పూజించాలని తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఉపేందర్ కోరారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను ప్రదర్శించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు. తంగళ్లపల్లిలోని శ్రీసరస్వతి శుభోదయ పాఠశాలలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఇక్కడ కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులున్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 : మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించాలని ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు తీసి అవగాహన కల్పించారు. ఇక్కడ పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 6: పర్యావరణ పరిరక్షణలో భాగంగా గణేశ్ నవరాత్రులల్లో మట్టి వినాయకులను ప్రోత్సహించాలని హెచ్ఎం భాగ్యరేఖ అన్నారు. గురువారం నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మట్టితో వినాయకులను తయారు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, భారతి, కీర్తి, తదితరులున్నారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూసేన ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ఎస్ఐ గణేశ్ పంపిణీ చేశారు. ఇక్కడ విశ్వహిందూపరిషత్ అధ్యక్షుడు గూడెం దేవేందర్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6: మండల కేంద్రంలోని పాత బస్టాండులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురికి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఇక్కడ క్లబ్ సభ్యులు నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, దుంపెన రమేశ్, రావుల లింగారెడ్డి, ముత్యంరెడ్డి, మల్లారెడ్డి, సాంబశివరావు తదితరులున్నారు.

సిరిసిల్ల టౌన్ : మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ

వేములవాడలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

వేములవాడ టౌన్ : పూలు కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులు

## 'సుప్రీంకోర్టు తీర్పు వెనక్కి తీసుకోవాలి'

కోనరావుపేట, సెప్టెంబర్ 6: ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని మండలాధ్యక్షుడు మందాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని సుద్దాల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల పిల్లలా భవిష్యత్ కోసం కమిటీ పోరాడాలని సూచించారు. ఇక్కడ జిల్లా బాధ్యులు అంగూరి సుధాకర్, మండల నేతలు మాదాసు భూమయ్య, ఎడ్ల సుధాకర్, కులేరు బాబు, మాసం జనార్దన్, ఎర్రవెల్లి రాజయ్య, ప్రశాంత్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6: మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీలను ఆ సంఘం ప్రతినిధులు నియమించారు. వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదని వారు తెలిపారు. ఇక్కడ సంఘం నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్, ఎడ్ల సందీప్, గట్టెపల్లి రవి, నీరటి రాజు, తదితరులు ఉన్నారు

## లైంగిక వేధింపులపై అవగాహన

చందుర్తి, సెప్టెంబర్6 : లైంగిక వేధింపులపై గురువారం జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని నవత విద్యాలయం, మల్యాల సాధన స్కూల్‌లో అవగాహన నిర్వహించారు. విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే డయల్ 100,లేదా 1098 సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇక్కడ ఐసీపీ ఎస్ విజయ్ కుమార్, కరస్పాండెంటుల చెన్నమనేని రాజేశ్వరరావు, నాగరాజు, హెచ్ఎం మమత ఉపాధ్యాయులు ఉన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 : మట్టి వినాయకుల విగ్రహాలనే ప్రతిష్ఠించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్‌వీఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీని ఎమ్మెల్యే చేతుల మీదుగా చేశారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. గామాల అభివృద్ధికి అందరూ ఒకే తాటిపై నడవాలన్నారు. ఎంపీడీవో ఆదేశాలను శిరసా వహిస్తూ ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ, ఎంపీవో వాజిద్‌తోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## లైన్‌మన్‌కు తప్పిన ప్రమాదం

చందుర్తి, సెప్టెంబర్ 6: చందుర్తి లైన్మెన్ కొత్త తిరుపతి రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ బస్టాండ్ సమీపంలో గల ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఓ ఆర్ఎంపీ వైద్యుడితో ప్రాథమిక చికిత్స అందజేశారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 : పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఆటోను పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొత్తూరు మానేరు బ్రిడ్జిపై తనిఖీలు చేయగా కరీంనగర్ రెకుర్తికి చెందిన పత్తి కల్యాణ్ (38) తన గూడ్స్ ఆటో(ఏపీ 23యూ8128)లో పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది మధు, జీపన్‌తోపాటు తదితరులున్నారు.

## 11నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

కోనరావుపేట, సెప్టెంబర్ 6: మండలంలోని నిజామాబాద్, కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయుడు ఆడెపు రాజేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 6 : పోత్గల్ పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భూక్యా బన్నాజీ శుక్రవారం తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 11 నుంచి 13 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

# బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 6 : జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు స్వప్న జిల్లాలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి పనులపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగంగా పూర్తిచేసి చార్జిషీట్ వేస్తే బాధితులకు న్యాయంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్, సభ్యులు సుధాకర్, రాంచందర్, తిరుపతి, బాలయ్య, బాలరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 06: వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా గురవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులతో పాటు భోజన వసతి గదులను పరిశీలించారు. విద్యార్థులు మేరుగైన భోజనం, మెనూ ప్రకారం అందించాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సబ్జెక్టులో విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ఖాళీలున్నాయని ఇందుకోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కే వీర ప్రభాకర్ తెలిపారు. బీఎస్సీ (బీజడ్సీ), బీఎస్సీ (బీజడ్సీ)బీఎస్‌సీ (ఎంపీసీ), బీఎస్సీ (ఎంపీజీ), బీఎస్సీ(ఎస్టీ, సీఎస్), బీకాం (సీఏ), బీకాం (బీఏ), బీఏ (ఈపీఎస్, పీఏ) కోర్సుల్లో ఖాళీలున్నాయన్నారు. ఇందు కోసం ఈనెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 'మత్తు' ప్రమాదమే

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6: మత్తు పదార్థాల వినియోగం ఎప్పటికీ ప్రమాదమే అని యాంటీ నార్కోటిక్ బ్యూరో సీఐ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం, సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయికి అలవాటు పడితే విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని కొన్ని ఉదంతాలను ఉదాహరణగా చెప్పారు. ఇక్కడ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్, అధ్యాపకులు చంద్రమౌళి, సీఎచ్ భూమక్క, బీ కవిత, ఎన్ విష్ణుప్రసాద్, కే సాగర్, ఆర్ గీత ఉన్నారు.

## మనోహర్ రెడ్డి పరామర్శ

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 6: వేములవాడ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన రేగుల రాజేశం గుండెపోటుతో ఇటివాల మృతిచెందగా బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశం కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట పర్శరామ్, అభిమన్యు, గుగ్గిళ్ల ప్రశాంత్, చందు, వెంకటి, వెంకటసాయి, మల్లేశం, విజయ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

స్తంబంపల్లిలో పౌష్టికాహారంపై వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి

రుద్రంగి, సెప్టెంబర్ 6: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. పోషకాహారంపై శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మహిళలున్నారు.

బోయినపల్లి, ఆగస్టు 6: తల్లి పిల్లలు క్షేమంగా ఉండాలన్నదే ఐసీడీఎస్ లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. స్తంభంపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిశుభ్రత పోషకాహార దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలున్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 6: తంగళ్లపల్లి మండలం తాడూరులోని అంగన్‌వాడీ కేంద్రం–2 లో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందివ్వాలని సూచించారు. సీడీపీవో సబిత, సూపర్‌వైజర్ సుష్మిత, అంగన్‌వాడీ టీచర్ కొండికొప్పుల పద్మ, ఆశ బిట్ల లావణ్య, మహిళలు, చిన్నారులున్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 : పిల్లలకు జంక్ ఫుడ్ నివారణపై అవగాహన కల్పించాలని డీడబ్ల్యూవో లక్ష్మీరాజం అన్నారు. జాతీయ పోషణ్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మండల ంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఇక్కడ సూపర్‌వైజర్లు సూర్యకళ, చంద్ర కళ, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లున్నారు.

## జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

రుద్రంగి, సెప్టెంబర్ 6: గ్రామాల్లో ప్రబలుతున్న జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి సంపత్ సూచించారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో మరణించిన నోముల రవి ఇంటికి సిబ్బందితో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. జ్వరంగా ఉంటే ప్రజలు ఆలస్యం చేయకుండా పల్లె దవాఖాన, చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఇక్కడ వైద్య సిబ్బంది శశికల, లక్ష్మీ ప్రసన్న, రాజేశ్వరి, గంగాధర్ తదితరులున్నారు.

## టీజీఐసెట్ అభ్యర్థులకు కౌన్సెలింగ్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 6: వేములవాడ మండలం అగ్రహారంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీజీఐసెట్ ప్రవేశపరీక్షల్లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించిన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి రోజు 290 మంది అభ్యర్థులు ధృవపత్రాల పరిశీలన పూర్తి చేశామని ఈనెల 9 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇక్కడ ఐసెట్ కౌన్సెలింగ్ ఉపన్యాసకులు కుమారస్వామి, శరణ్య, రాజు, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, శ్రీధర్‌లున్నారు.

## ప్రభుత్వపాఠశాలలో నాణ్యమైన విద్య

వేములవాడ, సెప్టెంబర్ 6: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందజేస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ స్వంత ఖర్చులతో విద్యార్థులకు తయారు చేయించిన టై, బెల్ట్, ఐడీకార్డులను మున్సిపల్ వైస్ చైర్మన్ మహేశ్ చేతుల మీదుగా అందజేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కళావతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్నారు.

## కొనుగోళ్లకు సహకరించాలి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోళ్లకు రైతులు సహకరించాలని నూతన చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య రెడ్డి అన్నారు. శుక్రవారం మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ పరిదిలో రైతులు పండించిన అన్ని రకాల పంటల కొనుగోళ్లకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఇక్కడ పాలకవర్గ సభ్యులున్నారు.

## రవీందర్ మృతి తీరనిలోటు

వేములవాడ, సెప్టెంబర్ 6: టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పూరెళ్ల రవీందర్ మరణం తీరనిలోట అని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పూరెళ్ల రవీందర్ మరణం తీరనిలోటు అని, సంఘ అభివృద్ధి వారి కృషిని కొనియాడారు. ఇక్కడ టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు తోట హన్మాండ్లు, పాతూరి మహేందర్‌రెడ్డి, దోర్నాల భూపాల్ రెడ్డి, రమానాథ్‌రెడ్డి, పంజాల వెంకన్న, ఆనంద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తి